WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 66 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | బుధవారం 15 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలి



- ఈ ఏడాది తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదవుతోంది
- దీంతో కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉంది
- అందుకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలి

హైదరాబాద్

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ రోజు నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన - మిగతా3లో

## ఏఐ ఉపయోగించండి... సైబర్ భద్రత పటిష్ఠం చేయండి





- బ్యాంకులకు ఆర్బీఐ కీలక సూచన
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సీఈవోలతో ఆర్బీఐ గవర్నర్ సమావేశం
- ఏఐ, సైబర్ సెక్యూరిటీపై దృష్టి పెట్టాలని బ్యాంకులకు కీలక సూచన
- వినియోగదారులే కేంద్రంగా సేవలు అందించాలని దిశానిర్దేశం
- సీబీడీసీ, యూఎల్ఐ, నకిలీ నోట్ల గుర్తింపు వంటి అంశాలపై చర్చ

## హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్

- 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!
- హర్మూజ్ జలసంధిలో కార్గోపై 20 శాతం సుంకం ప్రతిపాదనను ఉపసంహరించుకున్న ట్రంప్
- సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంటామని వెల్లడి
- ఈ ఒప్పందాల వల్ల అమెరికాలో లక్షల ఉద్యోగాలు వస్తాయని ట్రంప్ ప్రకటన
- ఒక్కరోజు ముందే హర్మూజ్ భద్రతకు తాము డబ్బు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటన
- ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న పరిణామం

# ఆర్ఆర్ఆర్ ఆరంభించండి

- ఉత్తర భాగం నిర్మాణ పనుల ప్రారంభానికి కేంద్ర కేబినెట్ అనుమతి ఇప్పించండి
- ఫ్యూచర్ సిటీ--బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు ఇవ్వండి
- రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ రహదారి నిర్మించండి
- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు అటవీశాఖ అనుమతులు ఇప్పించండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర కేబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో రేవంత్ భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుతుందని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని వివరించారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఏపీ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి - మిగతా3లో



## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ

- పోలండ్ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు
- ఉక్రెయిన్‌పై అణుదాడిని ప్రధాని మోదీ నివారించారన్న పోలండ్ మంత్రి
- రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాలే ఇందుకు కారణమని వ్యాఖ్య
- మోదీ చెప్పే మాటలను పుతిన్ శ్రద్ధగా వింటారని వ్యాఖ్య
- 2022 చివర్లో అణుయుద్ధ భయాలు పెరిగిన వేళ ఈ పరిణామం

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు



- ఈనెల 20న క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్లకు శ్రీకారం
- క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష
- ఈ నెల 20న విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తులు ప్రకటన
- దశల వారీగా లక్ష ఎల్ఐజీ ఇళ్లు నిర్మించనున్నట్లు వెల్లడి

హైదరాబాద్

హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఎల్ఐజీ ఫ్లాట్ల పథకానికి ఈ నెల 20న శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలోనే దశల వారీగా లక్ష ఎల్ఐజీ ఇళ్లు నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇళ్ల పథకంపై హౌసింగ్ బోర్డు అధికారులతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 20న పథకం పేరు, లోగో, అర్హతలు, దరఖాస్తులు, అమలు విధానం, మార్గదర్శకాలను ప్రకటించనున్నట్లు మంత్రి తెలిపారు. తొలి విడతలో క్యూర్ పరిధిలోని ప్రతీ నియోజకవర్గంలో 500 నుంచి వెయ్యి ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే స్థలాలు గుర్తించి హౌసింగ్ బోర్డు పొజిషన్‌లోకి తీసుకుందని పొంగులేటి తెలిపారు. ఫ్లాట్ల విస్తీర్ణం, డిజైన్, ఎక్కడ ఎన్ని నిర్మించాలనే విషయాలపై సీఎంతో చర్చించి మూడు రోజుల్లో - మిగతా3లో



## వాణిజ్య నౌకలపై దాడులు ఆగిపోవాలి

- హర్మూజ్‌లో దాడులపై భారత్ సీరియస్
- పశ్చియాసియాలో మళ్లీ ముదురుతున్న యుద్ధం
- హర్మూజ్‌లో ప్రయాణిస్తున్న యూఏఈకి చెందిన రెండు నౌకలపై ఇరాన్ దాడి
- ఈ ఘటనలో ఒక భారతీయ నావికుడు మరణం
- ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేసిన భారత్

## కోర్టునే తప్పుదోవ పట్టిస్తారా?

- ఇది అహంకారం కాకపోతే మరేంటి?"
- ఇన్‌ఫ్లూయెన్సర్లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
- 'దివ్యాంగులపై జోకులు, కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనలు
- ఇది అహంకారం కాకపోతే ఇంకేంటి
- సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్‌పై సుప్రీంకోర్టు ఫైర్

## నత్తనడకన సర్ ప్రక్రియ



- గడువు పొడిగించాలని పొన్నం విజ్ఞప్తి
- సర్ ప్రక్రియకు ఇంకా పది రోజులే సమయం
- గడువు దగ్గర పడటంతో డీసీసీ అధ్యక్షులతో కలిసి సీఈవో సుదర్శన్‌రెడ్డిని కలిసిన పొన్నం ప్రభాకర్
- ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు పొడిగించాలని విజ్ఞప్తి

హైదరాబాద్

రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, డీసీసీ అధ్యక్షులు సీఈవో సుదర్శన్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్ జిల్లాలోని 15వ శాసన సభ నియోజకవర్గాల్లో నత్తనడకన సాగుతోందని సుమారు 20 శాతమే పూర్తయిందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీఎల్ఓలు ఇళ్లకు రావడం లేదని నింపిన ఫారాలు కూడా తీసుకెళ్లడం లేదని మంత్రి, కాంగ్రెస్ నేతలు - మిగతా3లో

# నారాయణ పాఠశాలలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు

**విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపే లక్ష్యం**

**ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూలై 14

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు నారాయణ స్కూల్స్ ఎల్.పి. బ్రాంచ్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్కూల్ క్యాబినెట్ ఎన్నికలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఎన్నికలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఎన్నికల ప్రక్రియను నిజమైన ప్రజాస్వామ్య విధానాన్ని ప్రతిబింబించేలా నిర్వహించారు. పోటీ చేసిన అభ్యర్థులు తమ నాయకత్వ సామర్థ్యాలను విద్యార్థులకు వివరించగా, అనంతరం విద్యార్థులు క్రమశిక్షణతో ఓటు



హక్కును వినియోగించుకుని తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఓటింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, "నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణానికి నాయకులు. వారిలో బాధ్యత, నాయకత్వ నైపుణ్యాలు, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను పెంపొందించడమే ఈ క్యాబినెట్ ఎన్నికల ప్రధాన ఉద్దేశం" అని పేర్కొంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ



వికాసానికి తోడ్పడే కార్యక్రమాలకు నారాయణ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తాయని తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో విద్యార్థులు చూపిన క్రమశిక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది.

# పటేల్ చెరువును సుందరవనంగా, శోభితవర్ణం గా తీర్చిదిద్దుతాం.. పి ఎ సి చైర్మన్ గాంధీ..

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి 14:

మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు లో గుర్రపు డెక్క తొలగింపు కోసం దోమల నియంత్రణ కై డ్రోన్ సహాయం తో ఎటువంటి హానికరం కానీ కలుపు మందును పిచికారీ చేయించిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పటేల్ చెరువు సుందరీకరణ , అభివృద్ధి పనులలో భాగంగా గుర్రపు డెక్క తొలగింపు కొరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు హానికరం కలగకుండా ఉండేందుకు వీలుగా కలుపు మందు ను డ్రోన్ సహాయం తో పిచికారి చేయడం జరుగుతుంది అని, దీని వలన పూర్తి స్థాయిలో గుర్రపు డెక్క తొలగించడం జరుగుతుంది అని, దీని ద్వారా దోమల నియంత్రణ జరుగును అని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు.పటేల్ చెరువును సుందరవనంగా, శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని అదేవిదంగా చెరవ చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ను సంరక్షిస్తామని గాంధీ



తెలియచేసారు .చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన చైర్మన్ గాంధీ చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క ను తొలగించి, చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది , తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ చెప్పటం జరిగినది .చెరువులను సుందరీకరించి



ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని గాంధీ చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలియచేసారు ఈ కార్యక్రమంలోనాయకులు , కాలనీ వాసులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు రీ అంబర్స్ మెంట్ సత్యాగ్రహ దీక్ష..





**సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం..**

**ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఫీజు రీ అంబర్స్ మెంట్ సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన బేరి రామచంద్ర యాదవ్..**

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి జూలై 14:

ఫీజు రీయింబర్స్ మెంట్ సాధ నకై ఆర్. కృష్ణయ్య హైదారాబాద్ లోనీ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్షచేపట్టారు. ఈ దీక్షకు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మద్దతు తెలిపారు. ఆర్. కృష్ణయ్యతో పాటు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఫీజు బకాయిల స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, పాత విధానం కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీగా తరలి వచ్చి మద్దతు ప్రకటించారు. ఈ సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేసినారు , తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం , తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్ , శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు , బీసీ యువజన నాయకులు భేరి చంద్రశేఖర్ యాదవ్, బిసి సంఘాల నాయకులు కార్యకర్తలు యువజనులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాలుగేళ్లుగా దంపతులతో వెట్టిచాకిరి.. ఇద్దరు కాంట్రాక్టర్లపై కేసు



**భార్య వైద్య చికిత్స కోసం తీసుకున్న రూ.3 లక్షల అప్పు జీవితాన్ని మార్చేసింది**

**మియాపూర్‌లోని నిర్మాణంలో ఉన్న భవనంలో అక్రమ నిర్బంధం చేసినట్లు ఆరోపణలు**

**రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

మియాపూర్ , జూలై 14 (తెలుగుజ్యోతి):

భార్య వైద్య చికిత్స కోసం తీసుకున్న రూ.3 లక్షల అప్పు కారణంగా ఓ దంపతులను నాలుగేళ్ల పాటు అక్రమంగా నిర్బంధించి వెట్టిచాకిరి చేయించిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది.శేరిలింగంపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎ. శ్రీను ఇచ్చిన పంచనామా వాంగ్మూలం ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. వాంగ్మూలం ప్రకారం కోట శ్రీనివాస్ (40) తన భార్య రమ్య వైద్య చికిత్స కోసం కాంట్రాక్టర్ రాములు వద్ద రూ.2 లక్షలు, కాంట్రాక్టర్ కృష్ణ వద్ద మరో రూ.1 లక్ష అప్పుగా తీసుకున్నాడు.అప్పు సకాలంలో చెల్లించలేకపోవడంతో రాములు, కృష్ణ ఇద్దరూ శ్రీనివాస్ దంపతులను మియాపూర్‌లోని న్యూ హఫీజ్‌పేట్ ప్రేమ్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న భవనానికి తీసుకెళ్లి అక్రమంగా నిర్బంధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పటి నుంచి గత నాలుగేళ్లుగా వారితో బలవంతంగా వెట్టిచాకిరి చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై రెవెన్యూ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితుల వాంగ్మూలాలు నమోదు చేయడంతో పాటు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. కేసులో నిందితుల పాత్రపై సమగ్ర విచారణ కొనసాగుతోంది.

## శంషాబాద్‌కు మరో గుర్తింపు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (శంషాబాద్ విమానాశ్రయం) మరో అంతర్జాతీయ గుర్తింపును సొంతం చేసుకుంది. ఫ్యామిలీలతో ప్రయాణించే వారికి అత్యంత అనుకూలమైన విమానాశ్రయాల జాబితాలో ప్రపంచవ్యాప్తంగా నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ ట్రావెల్ సంస్థ ంబిబితీజీఇ-బితినీనితిఇ-ఎవబిబ.ఇనీఎ నిర్వహించిన 'హ్యాపియెస్ట్ ఎయిర్‌పోర్ట్స్ ర్యాంకింగ్స్'లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఈ ఘనతను సాధించింది. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న భారతదేశంలోని 2 విమానాశ్రయాల్లో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఒకటిగా నిలవడం విశేషం.ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన సర్వేలో ప్రపంచవ్యాప్తంగా 140కుపైగా విమానాశ్రయాలను ట్రావెల్ సంస్థ పరిశీలించింది. ప్రధానంగా కుటుంబ సభ్యులతో ప్రయాణించే వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిగణనలోకి తీసుకుని ర్యాంకులను ప్రకటించారు. పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, బేబీ చేంజింగ్ సదుపాయాలు, ఫ్యామిలీ సెక్యూరిటీ లేన్లు, స్ట్రోలర్ సేవలు, విశ్రాంతి ప్రాంతాలు,

## భువన్ ట్యాక్స్ ఆధారంగా పెరిగిన ఆస్తి పన్ను తగ్గించాలి: మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డికి వినతి పత్రం అందజేసిన కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 14

కొత్తూరు మున్సిపాలిటీలో భువన్ ట్యాక్స్ ఆధారంగా విధించిన ఆస్తి పన్నును పునఃపరిశీలించి సవరించాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మున్సిపల్ కమిషనర్ సాయితి రెడ్డికి వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భువన్ ట్యాక్స్ అమలు తర్వాత గతంలో సుమారు రూ.10 వేలుగా ఉన్న ఆస్తి పన్ను రూ.20 వేలకు పెరిగిందని, ప్రస్తుతం కొన్ని ఆస్తులకు అది రూ.30 వేల వరకు చేరడంతో మధ్యతరగతి, సామాన్య కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. దీంతో పలువురు పన్ను చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.శంషాబాద్, షాద్‌నగర్ తదితర మున్సిపాలిటీలలో అమలులో ఉన్న ప్రజలకు అనుకూలమైన విధానాన్ని కొత్తూరు మున్సిపాలిటీలో కూడా అమలు చేయాలని, భువన్ ట్యాక్స్ ఆధారంగా నిర్ణయించిన ఆస్తి పన్నును సమగ్రంగా పునఃసమీక్షించి న్యాయమైన స్థాయికి తగ్గించాలని కమిషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మొర జనార్దన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై నందిగామ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 14

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా హింసను, ఆత్మహత్యలను ప్రేరేపించేలా ఉన్నాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 11న హైదరాబాద్‌లోని మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులు, రైతులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఆరోపించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)--2023 నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధిగా ఉన్న ముఖ్యమంత్రి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని అన్నారు.ఫిర్యాదు కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్ల విట్టల్, సర్పంచ్ జట్ట కుమార్, మాజీ సర్పంచులు గోవింద్ అశోక్, బండి రాజు, మాజీ ఎంపీటీసీ కట్న శ్రీశైలం, మాజీ కోఆప్షన్ సభ్యుడు బేగ్, రంగాపూర్ ఆంజనేయులు, సాయి యాదవ్, మురళి, పరశురాం నాయక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బండోనిగూడ కాంగ్రెస్ గ్రామ కమిటీ బక్కోల యాదయ్య, ఏకగ్రీవం ఎన్నుకున్న ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్,

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 14





నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులను ప్రకటించి అభినందించారు. నూతన కమిటీలో గ్రామ అధ్యక్షుడిగా బక్కోల యాదయ్య, గ్రామ ఉపాధ్యక్షుడిగా జలగూడెం జనార్ధన్, యూత్ అధ్యక్షుడిగా మాణిక్యం, యూత్ ఉపాధ్యక్షుడిగా సాయికిరణ్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, గ్రామ యువతకు, కాంగ్రెస్ కార్యకర్తలకు, సభ్యులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్, మండల ఉపాధ్యక్షుడు కావలి కృష్ణ, నందిగామ సర్పంచ్ కోము కృష్ణ, చేగూర్ ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ జెట్ట శ్రీశైలం, మాజీ గ్రామ అధ్యక్షుడు జలగూడెం రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో పి. జనార్ధన్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ

**ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా ఆవిష్కరణ**
**పీజేఆర్ స్టేడియం వద్ద బుధవారం నాడు సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం**
**ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పిలుపు**

శేరిలింగంపల్లి, జూలై 14 (తెలుగుజ్యోతి):
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు, మాజీ సీఎల్పీ నాయకుడు, పేదల పెన్నిధిగా పేరొందిన స్వర్గీయ పి. జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) కాంస్య విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం (జూలై 15) చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం వద్ద జరగనుంది. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ శాసనసభ ప్రజా ఖాతాల కమిటీ



(పీఏసీ) చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా పీజేఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, తాజా, మాజీ




కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాత్రికేయ మిత్రులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

# చర్ల గోపులారంలో రూ.7.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పనుల ప్రారంభం**
**అతిథిగా పాల్గొన్న ఎల్లకొండ ప్రభు యాదవ్**
**గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి**

సంగారెడ్డి, జూలై 14 (తెలుగుజ్యోతి):
సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.7.50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ నిధులను టీజీఐసీ చైర్‌పర్సన్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు నిర్మల జగ్గారెడ్డి మంజూరు చేయించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆత్మ కమిటీ చైర్మన్ ఎల్లకొండ ప్రభు యాదవ్, గ్రామ సర్పంచ్ జి. మహేశ్వరి సతీష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లకొండ ప్రభు యాదవ్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని



సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ సర్పంచ్ జి. మహేశ్వరి సతీష్ మాట్లాడుతూ గ్రామంలో మరిన్ని సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, గ్రామ మధ్యలో ఉన్న ఫీడర్ ఛానల్ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే తాగునీటి సౌకర్యం కోసం పైప్‌లైన్, గేట్ వాల్స్, రెండు కొత్త బోర్లు, బోరు మోటార్ల ఏర్పాటుకు కూడా నిధులు కేటాయించాలని తూర్పు నిర్మల జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జి. పున్నెమ్మ రాములు యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమీల, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పి. మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎల్. శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. జానయ్య, కాంగ్రెస్ నాయకుడు జి. వినీత్ రెడ్డి, పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు సుందరయ్య భవన్



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 14
నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276 వ డివిజన్ లోని సుందరయ్య భవన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రగతి మహిళా సాధికారిక వేదిక సంయుక్త నిర్వహణలో "కుటుంబ సాంప్రదాయ వస్తు ఉత్పత్తి తయారీ విధానంలో మెలకువలు" అంశంపై స్థానిక మహిళలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీమతి దండు ఝాన్సీ లక్ష్మీబాయి, మానస, సిహెచ్ రోజారాణి, ఎన్ రమ, అంజలి పటేల్ పాల్గొన్నారు. శ్రీమతి ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ: మహిళలు వంట ఇంటి పనులు కుటుంబ పోషణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్న క్రమంలోనే అదనపు ఆదాయం కోసం, స్వయం నైపుణ్యతతో కుటుంబ సామాజిక సాంప్రదాయ వస్తు ఉత్పత్తుల తయారీ విధానంలో మార్కెట్ కు అనుగుణంగా అనేక మెలకువలు నేర్చుకున్నట్లయితే కుటుంబానికి అదనపు ఆదాయ వనరులు సమకూర్చుకోవచ్చని తెలియజేశారు. సహజ ఆహార ఉత్పత్తులు, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కాస్మోటిక్ వాడకాలు మొదలైన సుమారుగా 100 రకాల వస్తు ఉత్పత్తి తయారీ విధానాల గురించి వివరించారు. మహిళలు తమ శ్రద్ధ మరియు అవసరాన్ని బట్టి ఉపాధినిచ్చే వస్తు తయారీ ఉత్పత్తికి అవసరమైన నాణ్యత - నైపుణ్యతల శిక్షణ ఇస్తానని అన్నారు. ప్రగతి మహిళా సాధికారిక వేదిక కన్వీనర్ ప్రగతినగర్ పూర్వ ఎంపీటీసీ శ్రీమతి రోజారాణి మాట్లాడుతూ: ప్రగతినగర్ లో విద్యావంతులైన మహిళలు సామాజిక చైతన్యంతో ముందుకు వెళుతున్నారని, కుటుంబ సాంప్రదాయ వస్తు ఉత్పత్తిలో అపార అనుభవం కలిగినటువంటి శ్రీమతి ఝాన్సీ గారు ఇచ్చే శిక్షణ స్థానిక మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. సుందరయ్య భవనంలో వివిధ వేదికల ద్వారా నిర్వహించే కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని అదేవిధంగా స్థానిక మహిళల ఉపాధి కోసం వివిధ రకాల వస్తు ఉత్పత్తిలో శిక్షణ - నైపుణ్య విజ్ఞానాన్ని అందజేస్తున్న శ్రీమతి దండు ఝాన్సీ లక్ష్మీ కి, హాజరైన మహిళలకు అభినందనలు తెలియజేశారు. నేటి పరిచయ కార్యక్రమంలో సుమారుగా 40 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుందరయ్య భవనం నిర్వహణ కమిటీ కన్వీనర్ సిహెచ్ఎం చారి అధ్యక్షత వహించారు.



## ప్రభుత్వం మహిళలు పట్ల అన్ని విధాలుగా సహకరిస్తుంది...





తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:
బూర్జ మండలం వెలుగు కార్యాలయంలో జరుగుతున్న మండల మహిళా సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు రానున్న రోజుల్లో ఇంకా ముందుకు సాగిపోవాలని, ప్రభుత్వం మహిళలు పట్ల అన్ని విధాలుగా సహకరిస్తుంది కాబట్టి ప్రతి ఒక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, పలు అంశాలపై మాట్లాడడం జరిగింది. సమావేశ అనంతరం మహిళలకు అందరకీ కాయగూర విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో డీపీఎం , డి ఆర్ డి ఏ కే.శ్రీగౌరీ ,ఏపీఎం బాబురావు , ఎస్సై ప్రవళిక మండల మహిళా అధ్యక్షురాలు ఇందుమతి మరియు మండలంలో గల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## వెనక్కి తగ్గేది లేదంటున్న కవిత

**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) పేరును మార్చుకోవాలంటూ.. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన దరిమిలా.. ఆ పార్టీ చీఫ్ కవిత తాజాగా కేంద్ర ఎన్నికల సంఘానికి సుదీర్ఘ లేఖ రాశారు. తమకు అదే పేరు కావాలని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటి కే రాష్ట్ర వ్యాప్తంగా వంద నియోజకవర్గాలకు పైగా తమ పార్టీ పేరుతో జెండాలు ఎగురవేశామని.. ఇప్పుడు మార్చుకోమంటే ఎలా ? అని కవిత ప్రశ్నించారు. ఈ మేరకు కవిత పేరుతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ లేఖ సంధించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి పలు ప్రశ్నలు కూడా సంధించారు. తమ పార్టీ పేరును మార్చు కోవాలని వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని చెబుతున్న ఎన్నికల సంఘం ఆ అభ్యంతరాలను ఎవరు వ్యక్తం చేశారో.. చెప్పాలని కోరారు. ఆ లేఖలను కూడా తమకు పంపాలని పట్టుబట్టారు. ఎవరో ముక్కు మొహం తెలియని వారు రాసిన లేఖలను ఆధారంగా చేసుకుని పార్టీ పేరును మార్చుకోమని కోరడం సమంజసం కాదని పేర్కొన్నారు. పార్టీ పేరు విషయంలో గతంలో కేంద్ర ఎన్నికల సంఘం తమకు కొన్ని సూచనలు చేసిందని.. దాని ప్రకారమే పేరును మార్చుకున్నామని.. తెలంగాణ రక్షణ సేన పేరుతో 105 నియోజకవర్గాల్లో పార్టీ జెండాను కూడా ఆవిష్కరించామని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు తమకు అనుకూలంగా ఉన్నారని.. అలాంటప్పుడు పేరును మార్చుకోమని కోరడం సరికాదని తెలిపారు. ఇది తమ హక్కులకు భంగం కలిగించడమేనని పేర్కొన్నారు. ఇప్పటికే ఒకే రమమైన పేర్లతో అనేక పార్టీలు తెలంగాణలో ఉన్నాయని కూడా అనిల్ కుమార్ పేర్కొన్నా రు. తమకు మాత్రమే అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. తమ వైపు నుంచి కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఆలోచన చేయాలని కోరారు.

## పత్రికా ప్రకటన గురించి విజ్ఞప్తి.
## పత్రిక సోదరులకు నమస్కారం.



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామంలో ఈరోజు ఎన్ఆర్ జిఎస్ నిధులు 7. 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఈ నిధులు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి టీజీఐసీ చైర్ పర్సన్, టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు నిధులు మంజూరు చేయించారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం, శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథిగా ఎల్లకొండ ప్రభువు యాదవ్ ఆత్మ కమిటీ చైర్మన్ స్థానిక గ్రామ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్ తో ప్రారంభించారు. ఎల్లకొండ ప్రభు యాదవ్ ఆత్మ కమిటీ చైర్మన్ వారు మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని తెలియజేశారు. గుంతపల్లి మహేశ్వరి సతీష్ మాట్లాడుతూ మా గ్రామానికి మరిన్ని నిధులు కేటాయించాలని, సి సి రోడ్ల కోసం, మురికి కాలువల నిర్మాణం కోసం, గ్రామ మధ్యలో ఉన్న ఫీడర్ ఛానల్ పునర్నిర్మాణం గురించి నిధులు మంజూరు చేయించాలని, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకెళ్లాలని కోరినారు. మంచినీటి సౌకర్యం కోసం పైప్ లైన్, గేట్ వాల్స్, రెండు నూతన బోర్లు, బోరు మోటార్స్ కోసం నిధులు మంజూరు గురించి తూర్పు నిర్మల జగ్గారెడ్డి టీజీఐసీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో ఎల్లకొండ ప్రభు యాదవ్ ఆత్మ కమిటీ చైర్పర్సన్, చర్ల గోపులారం గ్రామ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్, ఉపసర్పంచ్ జీ పున్నెమ్మ రాములు యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమీల పాల్గొన్నారు. వారితోపాటు పి మల్లారెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, ఎల్ శ్రీకాంత్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్, వెంకటేశం గౌడ్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, డి జానయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జి వినీత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ సభ్యులు, ఏ రవి, పట్నం సురేష్, గుంతపల్లి నవీన్, డి సుజాత విద్యానందం, ఎం వీరమణి కిష్టయ్య, జి చంద్రశేఖర్, జి లక్ష్మయ్య, బీ శ్రీకాంత్, ఏ బుచ్చయ్య, పంచాయతీ సిబ్బంది, ఏ కిష్టయ్య, పి రవీందర్, గ్రామస్తులు చిన్న ఆశయ్య, పి శాంతమ్మ, ఏ సాయమ్మ, పి సుశీల, జి సామెల్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులకై నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలి



**సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. చంద్రశేఖర్**
కుత్బుల్లాపూర్ తెలుగు జ్యోతి పత్రిక జులై 14
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ సుందరయ్య భవన్లో బాచుపల్లి మండల సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 06 ప్రకారం కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించాలని, కార్మికులపై యాజమాన్యాలు కొనసాగిస్తున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలని కోరారు. అన్ని ట్రేడ్ యూనియన్లు కనీస వేతనాన్ని ?26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ విధానాన్ని అనుసరించకుండా అతి తక్కువ వేతనాలతో కనీస వేతనాల జీవోను విడుదల చేసిందని ఆయన విమర్శించారు. అలాగే వి.డి.ఏ. మార్చి--2001 సిరీస్‌ను ఆధారంగా తీసుకొని పాయింట్ రేటును అతి తక్కువగా నిర్ణయించడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే కనీస వేతనాలను శాస్త్రీయ పద్ధతిలో సవరించి, చట్టబద్ధమైన కార్మిక హక్కులను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జూలై 18న జరిగే భారీ బహిరంగ సభకు పారిశ్రామిక కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ బి.వెంకట రామయ్య , సిఐటియు బాచుపల్లి మండల కమిటీ సభ్యులు నాగభూషణ్ , పెంటయ్య, ఎల్లమ్మ, స్వామి, భాస్కర్, వెంకట్ స్వామి, నాగరాజు, ఏడుకొండలు, డేవిడ్, పవన్, సతీష్, శ్రీను, మదిలేటి, చెన్నయ్య, మనీ, బుజ్జమ్మ, నాగశేషు, తిరుపతయ్య, శీను, అంజి, లక్ష్మీ, కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పాదయాత్ర పోస్ట్ పోన్..?

**హైదరాబాద్ :** తెలంగాణలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ పాదయాత్ర చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఈ ఏడాది నుంచే ఆ పాదయాత్ర ప్రారంభం కావాల్సి ఉంది. దీనిపై కేటీఆర్ .. పార్టీలోనూ.. తన కుటుంబంలోనూ చర్చించినట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. రాజకీయంగా పాదయాత్ర ఏమేరకు తమకు దోహదపడుతుందన్న విషయంపైనా ఆయన ఆరా తీశారు. అధికారంలోకి వచ్చేందుకు ఇది ఎంతవరకు ఉపయోగపడుతుందన్నది కూడా తెలుసుకున్నారు. పాదయాత్ర చేయడం ద్వారా తెలంగాణ ప్రజలకు చేరువ కావడం ఒక భాగమైతే.. మరోవైపు పార్టీని డెవలప్ చేసుకోవడం మరో లక్ష్యంగా ఉంది. ఈ నేపథ్యంలోనే పాదయాత్రకు కేటీఆర్ తొలిసారి ప్రాధాన్యం ఇస్తున్నారన్న చర్చ కూడా ఉంది. మరోవైపు కేసీఆర్ సైతం బస్సు యాత్ర చేస్తారని పార్టీ వర్గాలు ప్రకటించాయి. దీనిని కేటీఆర్ కూడా ఔననే చెప్పారు. సో.. అటు కేటీఆర్, ఇటు కేసీఆర్ ఏకకాలంలో ప్రజలను కలుసుకునేందుకు ప్రాధాన్యం ఇచ్చి.. తద్వారా మరోసారి అధికారంలోకి వచ్చే ప్రయత్నాలు చేయడం ఖాయమన్న బీఆర్ఎస్ వర్గాల మాట. అయితే? ఇప్పుడు రెండు యాత్రలు కూడా వాయిదా పడ్డాయని తెలుస్తోంది. ఈ ఏడాదే పాదయాత్ర ప్రారంభిస్తానని కేటీఆర్ చెప్పినప్పటికీ.. ప్రజల్లో ఆమేరకు అవసరమైన రాజకీయ పరిస్థితి

# దేవుడి భూముల్లో మట్టి మాఫియా రాజ్యం..?







**భక్తుల కంటే టిప్పర్లకే పెద్దపీటా..?**
**శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారా..?**

అమిన్ పూర్ , జూలై 14 (తెలుగు జ్యోతి ):
రిపోర్టర్ మన్నే ప్రసాద్

పవిత్ర క్షేత్రంగా భక్తుల విశ్వాసాన్ని చాటుకుంటున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం పరిసరాల్లో జరుగుతున్న పరిస్థితులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. దేవుడి సన్నిధికి చేరుకోవాల్సిన దారి నేడు మట్టి టిప్పర్లు, ట్రాక్టర్లు, మట్టి కుప్పలు, చెత్తాచెదారంతో నిండిపోయి డంపింగ్ యార్డును తలపించేలా మారిందని భక్తులు మండిపడుతున్నారు.

**ఆలయ దారినా... మట్టి డంపింగ్ కేంద్రామా..**

ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఎక్కడ చూసినా మట్టి కుప్పలు, భారీ టిప్పర్లు, ట్రాక్టర్లు కనిపిస్తుండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దర్శనానికి వచ్చే చిన్నారులు, మహిళలు, వృద్ధులు ప్రాణభయంతోనే ఆలయానికి చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పవిత్రతకు ప్రతీకగా ఉండాల్సిన ఆలయ పరిసరాలు మట్టి రవాణా కేంద్రంలా మారడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది.

**దేవాదాయ భూముల్లో ఈ దందా ఎవరి అండతో..**

దేవాదాయ శాఖ భూముల్లో ఇంత భారీ స్థాయిలో మట్టి డంపింగ్ ఎలా జరుగుతోంది. ఈ భూములను వినియోగించేందుకు అధికారిక అనుమతులు ఉన్నాయా. టెండర్లు పిలిచారా. లీజులు ఇచ్చారా. లేక కొందరి అండదండలతో ప్రభుత్వ ఆస్తిని యథేచ్ఛగా వినియోగిస్తున్నారా. అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. భక్తుల భద్రత ఎవరికీ పట్టదా..

ఆలయానికి ప్రతి రోజు వందలాది మంది, పండుగల సమయంలో వేలాది మంది భక్తులు వస్తుంటారు. అయినప్పటికీ భారీ వాహనాల రాకపోకలను నియంత్రించే చర్యలు కనిపించడం లేదు. రేపు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు. భక్తుల ప్రాణాలకు విలువ లేదా. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అధికారుల మౌనం ఎందుకు. ఇంత బహిరంగంగా మట్టి డంపింగ్ జరుగుతున్నా ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ అధికారులు స్పందించకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. స్థానికుల ఫిర్యాదులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మౌనం కేవలం నిర్లక్ష్యమా. లేక అక్రమాలకు పరోక్ష మద్దతా. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**సమగ్ర విచారణ జరిపించాలి**

దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖలు వెంటనే రంగంలోకి దిగి దేవాదాయ భూముల్లో జరుగుతున్న మట్టి డంపింగ్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను వినియోగించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే ఆలయ పరిసరాలను వెంటనే శుభ్రపరిచి, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా శాశ్వత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దేవుడి భూములు అక్రమాలకు అడ్డాగా మారితే... దేవాదాయ శాఖ చూస్తూ ఊరుకుంటుందా? భక్తుల భద్రత కంటే మట్టి వ్యాపారమే ముఖ్యమా?" అనే ప్రశ్నలకు ఇప్పుడు అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని భక్తులు స్పష్టం చేస్తున్నారు

# ఇల్లు లేదని ఎన్యూమరేషన్ పత్రం నిరాకరణ.. కొత్తూరులో కలకలం





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 14

కొత్తూరు పురపాలక కేంద్రంలో ఓటర్ల ఎన్యూమరేషన్ ప్రక్రియలో వివాదం చోటుచేసుకుంది. స్థానికంగా ఇల్లు లేదనే కారణంతో ఓటరికి ఎన్యూమరేషన్ పత్రాన్ని ఇవ్వడానికి బిఎల్ఓ నిరాకరించడంతో రాజకీయంగా చర్చనీయాంశమైంది. పదో వార్డుకు చెందిన అమర్నాథ్ రెడ్డి గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తూరులోనే ఓటు హక్కు వినియోగించుకున్నారు. పిల్లల చదువుల నిమిత్తం ఏడాది క్రితం షాద్‌నగర్‌కు నివాసం మార్చుకున్నప్పటికీ, తన ఓటు కొత్తూరులోనే కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో తన పేరుతో వచ్చిన ఎన్యూమరేషన్ పత్రాన్ని ఇవ్వాలని బిఎల్ఓను కోరగా, ప్రస్తుతం స్థానికంగా ఇల్లు లేదని చెబుతూ పత్రాన్ని ఇవ్వడానికి నిరాకరించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, భారాస నాయకుడు శివ చారి అక్కడికి చేరుకుని అధికారులను నిలదీశారు. అనంతరం కొత్తూరు ఇన్‌చార్జి తహసీల్దార్ సైదులుతో ఫోన్‌లో మాట్లాడారు. తొలుత బిఎల్ఓ నిర్ణయాన్ని సమర్థించిన తహసీల్దార్, తర్వాత ఆర్డీఓతో చర్చించి తుది నిర్ణయం వెల్లడిస్తానని తెలిపినట్లు సమాచారం. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కొందరు రాజకీయ నాయకుల కనుసన్నల్లో బిఎల్ఓలు పనిచేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఒక పౌరుడు ఒకేచోట మాత్రమే ఓటు హక్కు కలిగి ఉండే అవకాశం ఉన్నప్పటికీ, అర్హులైన ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలు ఇవ్వకుండా నిరాకరించే అధికారం బిఎల్ఓలకు లేదని పేర్కొన్నారు. ఇది భారత ఎన్నికల నిబంధనలు, ప్రజా ప్రాతినిధ్య చట్టానికి విరుద్ధమని ఆరోపించారు. అద్దె ఇళ్లలో ఉంటున్నవారు లేదా తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను ఈ విధంగా తొలగిస్తే కొత్తూరులో ఒక్కో వార్డుకు సరిపడా ఓటర్లు కూడా మిగలరని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎన్నికల అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ యాదవ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎత్తుగా ఉన్న బేస్‌మెంట్‌కు ఇనుప మెట్లు ఏర్పాటు చేసిన ఎండి కలీం



**ఓటర్ల సౌకర్యం కోసం సొంత ఖర్చుతో రూ.12 వేలకుపైగా వెచ్చింపు**
**ప్రజా సేవకు అభినందనలు తెలిపిన అధికారులు**

కూకట్‌పల్లి , జూలై 14 (తెలుగుజ్యోతి):

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో హైదర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న ఎత్తైన బేస్‌మెంట్‌కు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎండి కలీం సొంత ఖర్చుతో ఇనుప మెట్లు ఏర్పాటు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా హైదర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో బీఎల్‌ఓలు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే పాఠశాల భవనం నిర్మాణంలో ఉండటంతో బీఎల్‌ఓలు కూర్చున్న ప్రదేశానికి చేరుకోవడానికి వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు సహా పలువురు ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ఎండి కలీం ఆల్విన్ కాలనీ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆలస్యం చేయకుండా సుమారు రూ.12 వేలకుపైగా సొంత నిధులు వెచ్చించి ఇనుప మెట్లు ఏర్పాటు చేయించారు. దీంతో ఓటర్లు సులభంగా బీఎల్‌ఓలను కలిసి దరఖాస్తులు సమర్పించే అవకాశం కలిగింది. అదేవిధంగా ఓటర్లకు అవసరమైన సూచనలు అందించేందుకు యువకులను కూడా ఏర్పాటు చేసినట్లు ఎండి కలీం తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం చేసిన ఈ సేవను అధికారులు, స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రామ్‌నరేష్‌నగర్ కాలనీ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్, న్యాయవాది సిందం శ్రీకాంత్, ఎంఏ ఖదీర్, వెంకటేష్ యాదవ్, జమీరుద్దీన్, ఆశు, బాబు, జాకీర్, దస్తగీర్ తదితరులు పాల్గొన్నారు

# పై అధికారి వస్తేనే పరిశుభ్రతా..? సామాన్యుడు ఫిర్యాదు చేస్తే పట్టదా..?

**డ్రైనేజీ దుర్వాసనతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి... పర్యటనల ముందు హడావుడి శుభ్రతపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. శానిటరీ విభాగంపై విమర్శలు.**

అమీన్‌పూర్, జూలై 14 తెలుగు జ్యోతి : మన్నే ప్రసాద్

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ విభాగం పనితీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాధారణ రోజుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండగా, ఉన్నతాధికారుల పర్యటనలు ఉన్నప్పుడు మాత్రమే హడావుడిగా పరిశుభ్రత పనులు చేపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**అధికారి వస్తేనే పనులా..**

అమీన్‌పూర్ పరిధిలోని తులసీవనం ప్రాంతంలో ఉన్నతాధికారుల పర్యటన నేపథ్యంలో శానిటరీ సిబ్బందిని పెద్దఎత్తున మోహరించి చెత్తను తొలగించడం, పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. అయితే ఇదే శ్రద్ధ మిగిలిన ప్రాంతాలపై ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బంధం కొమ్ము కమాన్ వద్ద డ్రైనేజీ వరదలుఅమీన్‌పూర్ పరిధిలోని బంధం కొమ్ము కమాన్ ప్రాంతంలో డ్రైనేజీ పొంగిపొర్లుతూ రోడ్డంతా మురుగునీటితో నిండిపోతున్నప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజూ మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని చెబుతున్నారు. డ్రైనేజీ దుర్వాసనతో స్థానికులు, వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షం లేకున్నా రోడ్లపై మురుగునీరు నిలిచి ప్రజల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బీరంగూడలో చెత్త... ఇక్కడ డ్రైనేజీ... సమస్యలు మాత్రం అలాగే**

బీరంగూడ ప్రభుత్వ పాఠశాల సమీపంలో, అమీన్‌పూర్–బీరంగూడ ప్రధాన రహదారిపై శ్రీనివాస హోమ్స్ ఎదురుగా నెలలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు చెత్త కుప్పలు, మరోవైపు పొంగిపొర్లుతున్న డ్రైనేజీతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నా, అధికారులు మాత్రం పర్యటనల సమయంలో కనిపించే ప్రాంతాలకే పరిమితమవుతున్నారని విమర్శిస్తున్నారు.

**పారిశుధ్య కార్మికులకు రక్షణ ఎక్కడ..**

ప్రజల కోసం పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పరిస్థితి కూడా ఆందోళన కలిగిస్తోంది. కార్మికులకు చాలాకాలంగా గ్లౌజులు, మాస్కులు, రక్షణ సామగ్రి సరిపడా అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. మురుగు, చెత్తను నేరుగా చేతులతో తొలగించాల్సి వస్తోందని, దీనివల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కార్మికులు చెబుతున్నారు.

**సమస్య పరిష్కారమా... లేక పైపై మెరుగులా..**

ప్రజలు నెలల తరబడి సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే స్పందించని అధికారులు, ఉన్నతాధికారుల పర్యటనల సమయంలో మాత్రం సమస్యలను తాత్కాలికంగా కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శాశ్వత పరిష్కారం చూపాల్సింది పోయి, కేవలం పర్యటన పూర్తయ్యే వరకు మాత్రమే చర్యలు తీసుకోవడం వల్ల అసలు సమస్య యథాతథంగా కొనసాగుతోందని స్థానికులు అంటున్నారు. బంధం కొమ్ము కమాన్ వద్ద డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. బీరంగూడ ప్రభుత్వ పాఠశాల సమీపంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలి. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో సమానంగా పరిశుభ్రత పనులు చేపట్టాలి. పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, రక్షణ దుస్తులు, ఇతర భద్రతా పరికరాలను వెంటనే అందించాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

ప్రజలు పడుతున్న ఇబ్బందులు కనిపించవు... కానీ పై అధికారి వచ్చే మార్గం మాత్రం మెరిసిపోవాలి అనే ధోరణి మారాలి. పరిశుభ్రత అనేది ప్రదర్శన కోసం కాదు, ప్రజల ఆరోగ్యం కోసం.అని స్థానికులు కోరుతున్నారు.









Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# "మినీ ఇండియా"... కానీ విద్య మాత్రం "మినీ"గానే..!

పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు విద్యా ప్రణాళికలు ఎక్కడ..?

అమీన్‌పూర్, జూలై 14 (తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్):

అమీన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల వెల్లువ... వసతుల కొరతతో భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకం 40 మంది గదిలో 80. 85 మంది విద్యార్థులు... టీచర్ల కొరత, తాగునీటి సమస్య, సరిపోని తరగతి గదులు

తెలంగాణలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో అమీన్‌పూర్ ఒకటి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి వేలాది కుటుంబాలు ఇక్కడ స్థిరపడటంతో ఈ ప్రాంతానికి "మినీ ఇండియా" అనే గుర్తింపు వచ్చింది. అయితే జనాభా వేగంగా పెరుగుతున్నా, ప్రభుత్వ విద్యా వ్యవస్థ మాత్రం అదే స్థాయిలో విస్తరించకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

ఒకవైపు విద్యార్థుల సంఖ్య పెరుగుతుండగా, మరోవైపు తరగతి గదులు, ఉపాధ్యాయులు, తాగునీరు, ఫర్నిచర్, మౌలిక వసతులు తగినంతగా లేకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**40 మంది సామర్థ్యం... చదువుతున్నది 80 నుంచి 85 మంది**

సాధారణంగా 40 మంది విద్యార్థులకు సరిపోయే తరగతి గదుల్లో ప్రస్తుతం 80 నుంచి 85 మంది వరకు చదువుకుంటున్న పరిస్థితి నెలకొంది. బెంచీలు, డెస్కులు సరిపోక పిల్లలు ఇరుకుగా కూర్చోవాల్సి వస్తోంది. కొన్నిచోట్ల నిల్చొని పాఠాలు వినాల్సిన పరిస్థితులు కూడా ఎదురవుతున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతంగా దృష్టి పెట్టడం కష్టంగా మారిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**విద్యార్థులు పెరిగారు... కానీ టీచర్లు ఎక్కడ..**

అమీన్‌పూర్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పటికీ, ఆ మేరకు ఉపాధ్యాయుల నియామకాలు జరగలేదని స్థానికులు చెబుతున్నారు.నరేగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు సుమారు 95 మంది విద్యార్థులు ఉండగా, వారికి ఇద్దరు ఉపాధ్యాయులతోనే విద్యాబోధన కొనసాగుతున్నట్లు సమాచారం. ఒకే సమయంలో రెండు, మూడు తరగతులకు బోధించాల్సిన పరిస్థితి ఉపాధ్యాయులపై అదనపు భారం మోపుతోంది.






**వసతుల కొరత... విద్యార్థుల ఇబ్బందులు.**

పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి కనీస వసతులు కూడా తగినంతగా లేవని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మంచినీరు అందించేందుకు స్థానిక స్థాయిలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్న పరిస్థితి నెలకొంది.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, చదువుకు అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.

**"మినీ ఇండియా"కు తగ్గ విద్యా ప్రణాళికలు ఎక్కడ..**

అమీన్‌పూర్ జనాభా వేగంగా పెరుగుతుందని ప్రభుత్వ శాఖలకే తెలిసినా, అందుకు అనుగుణంగా కొత్త ప్రభుత్వ పాఠశాలలు, అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయుల నియామకాలు, మౌలిక వసతుల విస్తరణ వంటి చర్యలు వేగంగా జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ విద్యపై విశ్వాసంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రులు, కనీస సౌకర్యాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అంటున్నారు.ప్రజల విజ్ఞప్తి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులను తక్షణమే నిర్మించాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను అత్యవసరంగా భర్తీ చేయాలి. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యా సామగ్రి వంటి మౌలిక వసతులను కల్పించాలి. అమీన్‌పూర్ జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక విద్యా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి."మినీ ఇండియా"గా ఎదుగుతున్న అమీన్‌పూర్‌లో భావితరాలకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత. విద్యార్థుల సంఖ్య పెరగడం అభివృద్ధికి సంకేతం అయితే, వారికి అవసరమైన వసతులు కల్పించడం కూడా అంతే అత్యవసరం. సంబంధిత అధికారులు ఈ సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ రూపంలో వార్త బలంగా ఉంటుంది, అదే సమయంలో నిర్ధారించని ఆరోపణలను వాస్తవాలుగా చెప్పకుండా, సమస్యలను స్పష్టంగా ప్రస్తావించడం వల్ల అధికారులు స్పందించే అవకాశాన్ని కూడా పెంచుతుంది.

## తెలంగాణ ఉద్యమకారులు బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు డాక్టర్ డీ ప్రేమానందం, సి కృష్ణమూర్తి రాష్ట్ర బీసీ నాయకులు.

మల్లేపల్లి గ్రామ సర్పంచ్ ఏ భావన బలరాంత్ రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక జులై 13 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ఏ గౌతంరెడ్డి తెలంగాణ ఉద్యమ నాయకులు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వారి జన్మదిన వారి సొంత గ్రామమైన మల్లేపల్లి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, మల్లేపల్లి పంచాయతీ సభ్యులు, మల్లేపల్లి ఉపసర్పంచ్ కే పద్మ, పంచాయతీ సభ్యులు,పల్లె రాజు, కే శివకుమార్, పి రామ్ చందర్, డి అరుణ్ కుమార్, ఇమాన్యుల్, కే ప్రవీణ్ , అజయ్ కుమార్, జస్వంత్, , నవీన్ గౌడ్, చంటి కమలాకర్, కొత్తగడి నరేందర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ పంచాయతీ సభ్యులు, గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్, మరియు సంఘం సభ్యులు , ఇతర యువజన సంగస్తులు, యువకులు, మల్లేపల్లి గ్రామ ప్రజలు, బంధువులు స్నేహితులు, జార్జ్, పట్నం రవీందర్, డీ మహేష్, ఎం కిష్టయ్య, డీ విద్యానందం భారీ ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలతో శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. జ్ఞాపకాలు బాణాసంచా పేల్చారు.

## చర్ల గోపులారం లో సీసీ రోడ్డు భూమి పూజ ప్రారంభోత్సవం.





సిసి రోడ్డుకు శంకుస్థాపన లో పాల్గొన్న ఎల్లకొండ ప్రభు యాదవ్ ఆత్మ కమిటీ చైర్మన్. సర్పంచ్ జీ మహేశ్వరి సతీష్.

తెలుగు జ్యోతి న్యూస్ జూలై 14 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ .

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామంలో ఈరోజు ( ఎన్ఆర్ జి ఎస్) నిధుల ద్వారా 7.50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఈ నిధులు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి టీజీఐసీ చైర్పర్సన్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు నిధులు మంజూరు చేయించారు అని తెలియజేశారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథిగా ఎల్లకొండ ప్రభు యాదవ్ ఆత్మ కమిటీ చైర్మన్, స్థానిక గ్రామ సర్పంచ్, జీ మహేశ్వరి సతీష్ తో కలిసి ప్రారంభించారు. ఎల్లకొండ ప్రభు యాదవ్ సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ వారు మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని తెలియజేశారు. గుంతపల్లి మహేశ్వరి సతీష్ మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధి కోసం నిధులు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాలని, సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం కోసం, గ్రామ మధ్యలో ఉన్న ఫీడర్ ఛానల్ పునర్నిర్మానం గురించి నిధులు మంజూరు చేయించాలని, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకెళ్లాలని కోరినారు. మంచినీటి సౌకర్యం కోసం పైప్ లైన్,4, గేట్ వాల్స్, రెండు నూతన బోర్లు, 2,బోరం మోటారు పంప్ సెట్స్, కోసం నిధులు మంజూరు గురించి తూర్పు నిర్మలా జగ్గారెడ్డి టీజీ ఐఐసి చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయవలసిందిగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు యాదవ్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లకొండ ప్రభు యాదవ్ ఆత్మ కమిటీ చైర్పర్సన్, గోపులారం సర్పంచ్ జీ మహేశ్వరి సతీష్, ఉపసర్పంచి జి పున్నెమ్మ రాములయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమీల పాల్గొన్నారు. వాళ్లతో పాటు నాయకులు పి మల్లారెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, ఎల్ శ్రీకాంత్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సీనియర్ నాయకులు, వెంకటేశం గౌడ్ కాంగ్రెస్ నాయకులు, శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు కాంగ్రెస్ నాయకులు, డి జానయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జి వినీత్ రెడ్డి కాంగ్రెస్ మండల యూత్ కార్యదర్శి, పంచాయతీ సభ్యులు అంతాయపల్లి రవి, పట్నం సురేష్, గుంతపల్లి నవీన్, డి సుజాత విద్యానందం, ఎం వీరమణి కిష్టయ్య, జి చంద్రశేఖర్, పంచాయతీ సిబ్బంది అంతయ్య పల్లి కృష్ణయ్య, పేట రవీందర్, గ్రామస్తులు జి లక్ష్మయ్య, బి శ్రీకాంత్, ఏ బుచ్చయ్య, పి శాంతమ్మ, ఏ సాయమ్మ. పి సుశీల, జి సామెల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెర్పోల్ గ్రామ పంచాయతీ లో గడ్డి మందు మిషన్ కొన్న గ్రామ సర్పంచ్ సత్యనారాయణ.







తెలుగు జ్యోతి న్యూస్ 13 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో వర్షాకాలం కావడంతో గడ్డి పెరగడంతో పాములు సంచరిస్తున్నాయి అని తెలుసుకొని వెంటనే గడ్డి మందు మిషన్ కొనడం జరిగింది అని గ్రామ సర్పంచ్ సతీష్ తెలియజేశారు. అలాగే ఈ మిషన్ వల్ల వచ్చే ప్రయోజనాలు మురికి కాలువల్లో దోమల మందు పిచికారి చేయడానికి పనికొస్తుందన్నారు. శానిటైజేషన్ అలాగే పనిచేసే నా గ్రామ పంచాయతీ సిబ్బందికి బరువు మోసే ఇబ్బంది లేకుండా నలపై ఫీట్ల వరకు వైపు పట్టుకొని పనిచేసే సదుపాయం చేయడం జరిగిందన్నారు. తెర్పోల్ గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ మరియు ఉపసర్పంచ్ మల్లేశం,తెర్పోల్ పంచాయతి సభ్యులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చర్ల గోపులారంలో సీసీ రోడ్డు మరియు ( సిసి డ్రైన్) ప్రారంభోత్సవ భూమి పూజ చేయనున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

తెలుగు జ్యోతి న్యూస్ 14జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



సంగారెడ్డి నియోజకవర్గ0 కొండాపూర్ మండలంలోని చర్ల గోపులారం గ్రామంలో( సిసి రోడ్డు) నిర్మాణానికి మరియు( సిసి డ్రైన్) నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ వస్తున్నారు ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తేదీ 15బి 07 బి2026, ఉదయం 10.15 నిమిషాలకు .ఈ కార్యక్రమంలో, గ్రామపంచాయతీ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్, ఉప సర్పంచ్ పుణ్యమ్మ రాములు యాదవ్, మరియు పంచాయతీ సభ్యులు పాల్గొంటారు. గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ అధికారులు, కొండాపూర్ మండల సంబంధిత అధికారులు హాజరు కావలసిందిగా కోరుతున్నాం. కొండాపూర్ మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపులారం గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన వలసిందిగా కోరడం జరుగుతుంది.

## కంబాలపల్లి గ్రామ సర్పంచి భారతమ్మ బాబు ఆధ్వర్యంలో జలయజ్ఞం నిర్వహించారు.





తెలుగు జ్యోతి న్యూస్ 13 జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలంలోని కంబాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ భారతమ్మ బాబు వారి ఆధ్వర్యంలో జలయజ్ఞం కార్యక్రమం చేయడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్కరు నీటిని అదా చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం పై మిషన్ భగీరథ (ఏయి ) చిరంజీవి మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప మరియు వార్డు సభ్యులు కుమ్మరి ఆంజనేయులు, బి ప్రభాకర్ రెడ్డి ,సయ్యద్ బేగం, మునీర్ మరియు వాటర్ టెస్టింగ్ ల్యాబ్ టెక్నీషియన్ మరియు గ్రామ పెద్దలు యువకులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకూడదు అని నీరు ఎంతో పవిత్రమైందని నీరు లేనిది భూమి మీద జీవరాసులు ఏ జీవి కూడా బతకదని స్వచ్ఛమైన నీరును ఉపయోగించాలని గ్రామ సర్పంచ్ భారతమ్మ బాబు తెలియజేయడం జరిగింది. గ్రామ ప్రజలు అందరూ సానుకూలంగా స్పందించినారు.

## రోడ్డు ప్రమాదంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

**మార్నింగ్ వాక్‌కు వెళ్తుండగా ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనంకర్నూలు**

జాతీయ రహదారి 44 పై మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ హెడ్ కానిస్టేబుల్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం... 2వ బెటాలియన్ ఏపీఎస్‌పీకి చెందిన ఎస్‌డీఆర్‌ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ వరప్రసాద్ రెడ్డి (43) ఈరోజు తెల్లవారుజామున సుమారు 5:20 గంటల ప్రాంతంలో బెటాలియన్ గేటు వద్ద తన స్కూటీని పార్క్ చేశారు. అనంతరం ఆయన జాతీయ రహదారి 44 పై మార్నింగ్ వాక్ (నడక) కోసం బయలుదేరారు.ఆయన బళ్ళారి చౌరస్తా సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా, అదే సమయంలో వేగంగా వచ్చిన ఒక గుర్తుతెలియని వాహనం ఆయనను బలంగా ఢీకొట్టింది.

# వాణిజ్య నౌకలపై దాడులు ఆగిపోవాలి



హర్మూజ్ జలసంధి వంటి అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో వాణిజ్య నౌకల రాకపోకలకు ఆటంకం కలిగించడాన్ని, అందులోని సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ జరిపిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న రెండు నౌకలపై జరిగిన లక్షిత దాడులపై తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి చెందిన డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ (డీసీఎం) మహమ్మద్ జావాద్ హొస్సేనీను భారత విదేశాంగ శాఖ పిలిపించిన వెంటనే ఈ అధికారిక ప్రకటన వెలువడింది. కాగా, ఒమన్ తీరంలో ప్రయాణిస్తున్న యూఏఈకి చెందిన రెండు చమురు ట్యాంకర్లపై ఇరాన్ క్షిపణులతో దాడి చేయగా, ఈ ఘటనలో ఒక భారతీయ నావికుడు మృతి చెందాడు. పలువురు గాయపడ్డారు. అనంతరం భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది.
సముద్ర మార్గాల్లో దాడులు పునర్ ప్రారంభం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడంపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో ప్రశాంతత, భద్రత, స్థిరత్వాన్ని కాపాడేందుకు శత్రుత్వాలకు తక్షణమే ముగింపు పలకాలని పిలుపునిచ్చింది. అలాగే శాంతి కోసం చర్చలు, దౌత్యపరమైన సంప్రదింపులు జరపాలని కోరింది. అంతర్జాతీయ చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ప్రపంచ నౌకాయాన మార్గాల్లో అడ్డంకులు లేని రాకపోకలు, సముద్ర వాణిజ్యాన్ని త్వరగా పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమాసియాలోని వాణిజ్య నౌకలు, సైనికేతర కేంద్రాలపై దాడులు ఆగిపోవాలని పేర్కొంది.

**‘క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమం’**

ఒమన్ తీరంలో అల్ బాహియా, మొంబాసా అనే పేరు గల రెండు నౌకలపై జరిగిన దాడుల పట్ల భారత్ తీవ్ర ఆందోళన చెందుతోందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ రెండు నౌకల్లో మొత్తం 46 మంది సిబ్బంది ఉండగా, వారిలో 30 మంది భారతీయులేనని తెలిపారు. అల్ బాహియాలో పనిచేస్తున్న 12 మంది భారతీయులలో ఒకరు మరణించారని, మరొకరు గాయపడ్డారని పేర్కొన్నారు. మొంబాసాలో ఉన్న 18 మంది భారతీయుల్లో 9 మంది సిబ్బంది గాయపడ్డారని, వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉందని వెల్లడించారు. అలాగే మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన సిబ్బంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.
“బాధిత భారతీయ నావికులకు అవసరమైన సహాయం అందేలా చూసేందుకు యూఏఈలోని ఇండియన్ ఎంబసీ, కాన్సులేట్ అక్కడి పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాయి. యూఏఈ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయి. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న రెండు నౌకలపై జరిగిన క్షిపణి దాడిలో ఒక భారతీయ నావికుడు మరణించాడు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటనపై తీవ్ర నిరసన తెలియజేయడానికి మంగళవారం దిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌ను భారత్ పిలిపించింది. పశ్చిమాసియాలో జరుగుతున్న అన్ని పరిణామాలను మేము నిశితంగా గమనిస్తున్నాం. హర్మూజ్ జలసంధి గుండా సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన నౌకాయానానికి, వాణిజ్యానికి మద్దతుగా మేము మా వైఖరిని స్థిరంగా కొనసాగిస్తున్నాం. ఎందుకంటే హర్మూజ్‌లో నౌకాయానం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఆర్థిక, ఇంధన భద్రతను కల్పించడంలో సహాయపడుతుంది” అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

**అక్కడి పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం : యూఏఈలోని ఇండియన్ ఎంబసీ**

హర్మూజ్‌లో వాణిజ్య నౌకలపై జరిగిన దాడిలో భారతీయ నావికుడు మరణించడంపై యూఏఈలోని ఇండియన్ ఎంబసీ స్పందించింది. భారతీయ నావికుడి మృతికి సంతాపం తెలిపింది. అక్కడి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొంది. “అల్ బహియా, మొంబాసా అనే రెండు నౌకలపై జరిగిన దాడుల్లో ఒక భారతీయ నావికుడు విషాదకరంగా మరణించడం పట్ల మేము సంతాపం తెలియజేస్తున్నాం. అక్కడి పరిస్థితిని మేము నిశితంగా గమనిస్తున్నాం. గాయపడిన వారికి, వారి కుటుంబాలకు అండగా ఉండడానికి స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం” అని యూఏఈలోని ఇండియన్ ఎంబసీ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది.

**ఇరాన్‌పై యూఏఈ ఫైర్**

మరోవైపు, హర్మూజ్‌లో తమ దేశ నౌకలపై దాడుల జరగడంపై యూఏఈ తీవ్రంగా మండిపడింది. ఈ దాడులను అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనగా పేర్కొంది. దేశ భద్రత, జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని తెలిపింది. పరిస్థితిని ఎదుర్కొనేందుకు భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసినట్లు ప్రకటించింది. ఇరాన్ వెంటనే ఇలాంటి రెచ్చగొట్టే దాడులను నిలిపివేయాలని, అన్ని రకాల ఘర్షణలను షరతులు లేకుండా విరమించాలని, హర్మూజ్‌ను పూర్తిగా తెరవాలని కోరింది. ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం కోసం ఇది

# “కోర్టునే తప్పుదోవ పట్టిస్తారా?



దివ్యాంగులపై జోకులు వేసి, కోర్టు ఉత్తర్వులను సైతం ఉల్లంఘించిన హాస్య నటుడు సమయ్? రైనా, యూట్యూబర్లు రణవీర్ అల్హాబాదియా, ఆశీష్? చంచలానీలపై సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీరంతా తమకు తాముగా ‘యూత్ ఐకాన్లు’గా ప్రకటించుకున్నారని వ్యాఖ్యానించింది. సమయ్ రైనా, రణ్‌వీర్ అల్హాబా దియాతోపాటు మరికొందరు కమెడియన్లు దివ్యాంగులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఎస్?ఎంఏ క్యూర్ ఫౌండేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనితో గతంలో విచారణ చేసిన న్యాయస్థానం, దివ్యాంగులకు గౌరవ, మర్యాదలు ఇవ్వాలని, వారి విజయాల గురించి ఈ కమెడియన్స్? తమ షోలలో చెప్పాలని ఆదేశించింది. అంతేకాదు తమ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వచ్చిన నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది. తాజాగా చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దీనిపై మరోసారి విచారణ చేపట్టింది. సమయ్ రైనా తన షోకి వికలాంగులను ఆహ్వానించకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.
“సమయ్ రైనా కోర్టును తప్పుదోవ పట్టించానడంలో మాకు ఎలాంటి సందేహం లేదు. ఈ కోర్టు ముందు ఇచ్చిన ఉత్తర్వులను అతడు పూర్తిగా బరితెగించి ఉల్లంఘించాడు. నిన్న కంప్లయన్స్? అఫిడవిట్? దాఖలు చేశామని పేర్కొన్నాడు. కానీ అతను ఎలాంటి అఫిడవిట్ దాఖలు చేయలేదు. ఇది తీవ్రమైన దుష్ప్రవర్తన. దేశం వెలుపల ఉండడం వల్ల తాము న్యాయవ్యవస్థ పరిధికి అతీతులమని వారు భావిస్తున్నారు. ఇది అహంకారం కాకపోతే మరేంటి? ఒకవేళ ఇది అహంకారం కాకపోతే, మనం ఆక్స్?ఫర్డ్ డిక్షనరీని కూడా మార్చాలి ఉంటుంది” అని సీజేఐ సూర్యకాంత్? ఆగ్రహం వ్యక్తం చేశారు. తరువాత సమయ్? రైనాకు రూ.10 లక్షల జరిమానా విధించారు. తరువాత అతని న్యాయవాది అభ్యర్థనతో దానిని రూ.3 లక్షలకు తగ్గించారు. మరోసారి తప్పు చేస్తే ఈ మొత్తాన్ని రూ.30 లక్షలకు పెంచుతామని హెచ్చరించారు. జరిమానాను 2 వారాల్లోగా సుప్రీంకోర్టుకు జమ చేయాలని సీజేఐ ఆదేశించారు.

**ఇంతకీ ఏం జరిగింది?**

“స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్?ఎంఏ) వ్యాధి చికిత్సకు అయ్యే అధిక ఖర్చుపై సమయ్ రైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అక్కడితో ఆగకుండా ఆ వైకల్యం ఉన్న ఒక వ్యక్తిని ఎగతాళి చేశాడు” అని క్యూర్ ఎస్ఎంఏ ఇండియా ఫౌండేషన్ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. ‘ఇండియాస్ గాట్ లేటెంట్’ హోస్ట్‌గా ఉన్న సమయ్ రైనాతోపాటు ఇతర సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు విపున్ గోయల్, బాల్‌రాజ్ పరమ్‌జీత్ సింగ్ ఘాయ్, సోనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్ దివ్యాంగులపై వేసిన అసభ్యకరమైన, అనుచితమైన జోకులు గురించి తెలిపింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సదరు సంస్థ తరపున హాజరైన సీనియర్ అడ్వకేట్ అపరాజితా సింగ్, సమయ్ రైనా తను నిర్వహించిన షోలకు దివ్యాంగులనుకానీ, తమను కానీ ఆహ్వానించలేదని చెప్పారు. దీనితో సుప్రీంకోర్టు సదరు ఇన్‌ఫ్లూయెన్సర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.
వికలాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కఠిన చట్టం అవసరమని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే దివ్యాంగులను, అరుదైన జన్యుపరమైన రుగ్మతలతో బాధపడేవారిని అవమానంచేలా లేదా ఎగతాళి చేసేలా వ్యాఖ్యలు చేయడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని పేర్కొంది. ఇందుకోసం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అంతేకాదు భవిష్యత్తులో తమ ప్రవర్తన పట్ల జాగ్రత్తగ ఉండాలని ఇన్?ఫ్లూయెన్సర్లను హెచ్చరిస్తూ, దివ్యాంగుల విజయగాథనలపై నెలకు రెండు కార్యక్రమాలు లేదా షోలు నిర్వహించాలని సమయ్ రైనాను, ఇతరులను ధర్మాసనం ఆదేశించింది. కానీ వారు అలా చేయకపోవడంతో తాజాగా సుప్రీంకోర్టు వారిపై ఆగ్రహం వ్యక్తం చూస్తూ, జరిమానా విధించింది.

# 3 ఏళ్ల ఫీజు వాపసు ఇచ్చేయండి

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు గత నాలుగేళ్ల ఫీజు రికార్డులను పది రోజుల్లోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఏటా 5 శాతానికి పైగా ఫీజులు పెంచిన ప్రైవేట్ పాఠశాలలు, ఆ అదనపు మొత్తాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. ఇకపై ఫీజు రికార్డులకు సంబంధించిన సమాచారం విద్యాశాఖ పోర్టల్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఇకపై ప్రైవేట్ పాఠశాలలు వార్షిక ఫీజులను 5శాతానికి మించి పెంచకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు సీఎం. ఒకవేళ ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత పాఠశాలలపై రూ.50వేల నుంచి రూ.1 లక్షవరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే, ఆ పాఠశాల గుర్తింపును కూడా రద్దు చేస్తామన్నారు. ఈ మేరకు కొత్త ఆర్డినెన్స్? జారీ చేశారు. అయితే, ఈ నిర్ణయం ద్వారా పంజాబ్‌లోని దాదాపు 32లక్షలకు పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రయోజనం పొందుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈ ఆర్డినెన్స్ అమలుతో, పంజాబ్‌లోని ప్రైవేట్ పాఠశాలలు వార్షిక ఫీజులను 5 శాతానికి మించి పెంచలేవని సీఎం భగవంత్? మాన్ తెలిపారు. ఒకవేళ ఏదైనా పాఠశాల దీనికంటే ఎక్కువగా ఫీజులను పెంచాలనుకుంటే, సంబంధిత అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి చెప్పారు. అలాగే, గత ప్రభుత్వాలు అనవసరమైన ఫీజులు విధించడానికి ప్రైవేట్ విద్యా సంస్థలను అనుమతించాయని, దీనివల్ల విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆరోపించారు. అయితే, విద్యా సంస్థలు, వివిధ ఖాతాల ద్వారా ఫీజులు వసూలు చేసి, విద్య పేరుతో లాభాలు ఆర్జించకూడదని తెలిపారు. మరోవైపు, ఈ ఆర్డినెన్స్?కు ఆమోదం తెలిపిన గవర్నర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. “పంజాబ్ విద్యార్థుల తల్లిదండ్రులకు అనుకూలమైన ప్రయోజనాలను చేకూర్చడానికి మేం తీసుకున్న ఈ నిర్ణయానికి ఆమోద ముద్ర వేసినందుకు గవర్నర్ సాహెబ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకువచ్చిన ‘పంజాబ్ రెగ్యులేషన్ ఆఫ్ ఫీజు ఆఫ్ అన్‌ఎయిడెడ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ (సవరణ) ఆర్డినెన్స్ 2026’పై ఆయన సంతకం చేశారు.

## హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా అయ్యే సరుకులపై 20 శాతం సుంకం (టోల్) విధించాలన్న తన ప్రతిపాదనను ఆయన విరమించుకున్నారు. ఈ సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో భారీస్థాయిలో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిపాదించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోవడం గమనార్హం. మంగళవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. “మధ్యప్రాచ్య దేశాల నేతలతో జరిపిన ఫలవంతమైన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందాలను భారీ డీల్స్‌గా అభివర్ణించిన ఆయన, ఇవి ఇరుపక్షాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా అమెరికాలో మరిన్ని కర్మాగారాలు, తయారీ ప్లాంట్లు ఏర్పాటవుతాయని, తద్వారా అధిక వేతనాలతో కూడిన లక్షలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిజానికి సోమవారం నాడే ట్రంప్ ఈ సుంకం విధింపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హర్మూజ్ జలసంధికి అమెరికా సంరక్షకుడిగా వ్యవహరిస్తుందని, ఈ కీలక మార్గంలో భద్రత కల్పించేందుకు అయ్యే వ్యయాన్ని తిరిగి రాబట్టేందుకే ఈ సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతల నెలకొన్న నేపథ్యంలో, ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన ఈ జలసంధి భద్రత కోసం ఇటువంటి చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ సుంకం ప్రతిపాదనపై గల్ఫ్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. దీనివల్ల అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన విపణిపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయా దేశాలు భావించాయి. మరోవైపు, ఈ జలసంధిపై అమెరికా ఆధిపత్యాన్ని సహించేది లేదని ఇరాన్ హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తన నిర్ణయాన్ని సమీక్షించుకుని, సుంకం విధింపు కంటే ఆర్థిక దౌత్యానికే మొగ్గు చూపారు.

## ఏఐ ఉపయోగించండి...
## సైబర్ భద్రత పటిష్ఠం చేయండి

బ్యాంకింగ్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని పెంచాలని, సైబర్ భద్రతను పటిష్ఠం చేసుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా బ్యాంకులకు పిలుపునిచ్చారు. వినియోగదారులకే పెద్దపీట వేయాలని అన్నారు. మంగళవారం ముంబైలో ప్రభుత్వ రంగ మరియు ఎంపిక చేసిన ప్రైవేట్ రంగ బ్యాంకుల మేనేజింగ్ డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో ఆర్బీఐ నిర్వహించిన అర్ధవార్షిక సమావేశంలో ఆయన ఈ కీలక సూచనలు చేశారు. ఈ సమావేశానికి ఆర్బీఐ గవర్నర్‌తో పాటు డిప్యూటీ గవర్నర్లు స్వామినాథన్ జె., డా. పూనమ్ గుప్తా, ఎస్. సి. ముర్ము, రోహిత్ జైన్‌లతో పాటు పలువురు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, భారత బ్యాంకింగ్ రంగం అన్ని విభాగాల్లోనూ విస్తృతమైన వృద్ధిని సాధించిందని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో, ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలకు వివేకంతో కూడిన మద్దతును కొనసాగించాలని ఆయన బ్యాంకులను కోరారు. బ్యాంకింగ్‌లో టెక్నాలజీ పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఏఐ వంటి అధునాతన సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని గవర్నర్ సూచించారు. దీని ద్వారా సేవలను విస్తరించవచ్చని, నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని, ఖర్చులను తగ్గించుకోవచ్చని ఆయన వివరించారు. అదే సమయంలో, సైబర్ దాడుల నుంచి రక్షణకు బలమైన వ్యవస్థలు, పటిష్ఠమైన అంతర్గత నియంత్రణలు తప్పనిసరి అని నొక్కి చెప్పారు. కస్టమర్ల డేటా దుర్వినియోగం కాకుండా, మోసాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీ (జఖ్జ=), నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు, మ్యూల్ హంటర్ కార్యక్రమం, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (జదీణజ), యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (ఖూ×), అకౌంట్ అగ్రిగేటర్ ఫ్రేమ్‌వర్క్ వంటి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమాలపై బ్యాంకుల ప్రతినిధులు తమ అభిప్రాయాలను, ఫీడ్‌బ్యాక్‌ను ఆర్బీఐకి అందించారు. భారత బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని వారు పునరుద్ఘాటించారు.



## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ

ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో అణ్వస్త్రాల ప్రయోగం జరగకుండా నివారించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని పోలండ్ డిప్యూటీ విదేశాంగ మంత్రి వ్లాడిస్లావ్ టియోఫిల్ బార్టోస్జెస్కీ ప్రశంసించారు. 2022 చివరి నాటికి ఉక్రెయిన్‌పై అణుదాడికి రష్యా సిద్ధమవుతోందన్న ఆందోళనలు వ్యక్తమైన తరుణంలో, ప్రధాని మోదీ జోక్యం చేసుకుని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఒప్పించగలిగారని ఆయన వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, “ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో విశేష గౌరవం పొందిన గొప్ప రాజనీతిజ్ఞుడు. భారత్‌కు రష్యాతో చారిత్రక, సుదీర్ఘ సంబంధాలు ఉన్నాయి. అందుకే మోదీ మాటలను పుతిన్ అత్యంత శ్రద్ధతో వింటారు” అని పేర్కొన్నారు. రష్యాపై ప్రభావం చూపగలిగే అతికొద్ది మంది ప్రపంచ నేతల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు మోదీ కూడా ఒకరని బార్టోస్జెస్కీ వివరించారు. 2022 ద్వితీయార్ధంలో ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చినప్పుడు, రష్యా అణ్వస్త్రాలను ప్రయోగించవచ్చన్న భయాందోళనలు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్నాయి. అయితే అప్పట్లో పెను ప్రమాదం తప్పడం వెనుక మోదీ దౌత్యం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మొదట్లో రష్యా నుంచి భారత్ రాయితీపై చమురు కొనుగోలు చేయడాన్ని పోలండ్ విమర్శించినప్పటికీ, ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయని, ఒకరి ఆర్థిక, వ్యూహాత్మక అవసరాలను మరొకరు గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో భారత్ మొదటి నుంచి తటస్థ వైఖరిని అనుసరిస్తోంది. కేవలం దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని సూచిస్తోంది. అటు రష్యాతో ఆర్థిక సంబంధాలను కొనసాగిస్తూనే, ఇటు శాంతి స్థాపన కోసం పిలుపునిస్తోంది. ఈ క్రమంలో, ఉక్రెయిన్‌కు అండగా

# ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

జాగ్రత్తలపై సూచనలు చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదవుతోందన్నారు. దీంతో కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సరైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, భారత వాతావరణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని చెప్పారు. వర్షపాతం తక్కువగా ఉన్నందున జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు. అలాగే శాస్త్రవేత్తలు సూచించిన విధంగా తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే అధిక దిగుబడి పంట రకాలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ కొర్ర, సజ్జ, జొన్న వంటి చిరుధాన్యాల సాగును పెంచాలని రైతులకు సూచించారు. భారత వాతావరణ శాఖ(ఐఎండీ) హైదరాబాద్ సంచాలకురాలు స్టెల్లా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు సాధారణం కంటే 30 నుంచి 35 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. వచ్చే



మూడు నెలల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా ఉండటంతో కృష్ణా, గోదావరి నదుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాల శాఖ డైరెక్టర్ జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని వివరించారు. రాబోయే రోజుల్లో నీటి మట్టం మరింత తగ్గే అవకాశం ఉన్నందున వరి, చెరకు వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.

# మెట్రో అనుమతుల్లో జాప్యం పెంచుతోంది అంచనా వ్యయం

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు మొదటి దశ స్వాధీనానికి కావాల్సిన రూ.13,600 కోట్ల రుణం, రెండో దశ విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. దీంతో అంచనా వ్యయం భారీగా పెరిగిపోతుంది. ఆలస్యం అవుతున్న కొద్దీ ఆ భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని ఇంజినీరింగ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని మెట్రో ప్రాజెక్టు పనులను ప్రారంభించాలని హైదరాబాద్ వాసులు కోరుతున్నారు.

**జాయింట్ వెంచర్‌గా ప్రాజెక్టు**

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు భారం భారీగా పెరిగిపోతోంది. కేంద్రం సూచనల మేరకు డీపీఆర్‌లో చేసిన సవరణలు త్వరగా పూర్తి కాకుంటే ఈ అంచనా మరింత పెరిగే అవకాశం ఉందని మెట్రో వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రెండో దశలో పార్ట్-ఏ, పార్ట్-బీ కింద మొత్తం 8 కారిడార్లతో 162.5 కిలోమీటర్ల మేర ప్రాజెక్టును ప్రతిపాదించారు. ప్రాజెక్టును 50 : 50 నిష్పత్తిలో జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి.

**సవరణ వ్యయంతో కేంద్రానికి డీపీఆర్**

పార్ట్-ఏకు సంబంధించిన డీపీఆర్‌ను 2024 నవంబర్ 4న, పార్ట్-బీ డీపీఆర్‌ను 2025 జులైలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపింది. అనంతరం రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్‌సిటీ వరకు 39.6 కిలోమీటర్ల కారిడార్‌ను మూడో దశగా విడదీశారు. దీంతో 7 కారిడార్లతో 122.9 కిలోమీటర్ల మేర నిర్మాణానికి రూ.35,000 కోట్ల అంచనా వ్యయంతో సవరించిన డీపీఆర్‌ను కేంద్రానికి పంపారు.

**అనుమతులు సహా ఇతర అంశాల్లో జాప్యం**

మొదటిసారిగా నవంబర్ 2024లో కేంద్ర ప్రభుత్వానికి అందజేసిన అంచనా వ్యయం రూ.34,260 కోట్లుగా ఉంది. ఈ మధ్య కాలంలో అందజేసిన ప్రతిపాదనల అంచనా వ్యయం రూ.38,590 కోట్లుగా ఉంది. అంటే అంచనా



వ్యయం రూ.4,330 కోట్లకు పెరిగింది. అనుమతులు సహా ఇతర అంశాల్లో జాప్యం కారణంగా అంచనా వ్యయం పెరుగుతోంది. అయితే ఆ భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని ఇంజినీరింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**ప్రాజెక్ట్ అసెస్‌మెంట్ ఆరు నెలల్లో పూర్తి**

మొదటి దశ స్వాధీనానికి రెండో దశ విస్తరణకు సంబంధించిన అంచనాలను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కన్సల్టెన్సీగా ఎస్బీఐ క్యాప్స్?ను నియమించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇంతవరకు విడుదల కాలేదు. గతంలో జరిగిన చర్చల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమ ప్రతినిధిని ఇప్పటికే నియమించింది. త్వరగా కన్సల్టెన్సీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీచేస్తే మెట్రో రైల్ ప్రాజెక్ట్ అసెస్?మెంట్ ఆరు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**ప్రాజెక్టుకు సంబంధించిన ఆస్తుల అంచనా**

హైదరాబాద్ మెట్రో మొదటి దశ స్వాధీన ప్రక్రియ, రెండో దశ విస్తరణ, నిర్మాణ వ్యయం, రుణ సేకరణ అంశాలపై కన్సల్టెన్సీ సంస్థ ఎస్బీఐ క్యాప్స్ అధ్యయనం చేసి నివేదిక అందించనుంది. కన్సల్టెన్సీ అధికారులు మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన ఆస్తుల అంచనా, విస్తరణ ప్రణాళికల పరిశీలన, డ్యాక్యుమెంట్లను పరిశీలన చేసేందుకు డిసెంబర్ వరకు సమయం తీసుకొనే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## 15 ఏళ్లుగా నరకం అనుభవిస్తున్నాం..

# మా గోడు వినండి

**సుప్రీంకోర్టులో హైదరాబాద్ మహిళ కన్నీటిపర్యంతం**

**ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసిన సీజేఐ**

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో ఓ మహిళా పిటిషనర్ కన్నీరుమున్నీరుగా విలపించారు. 15 ఏళ్లుగా తమ కుటుంబం తీవ్ర మనోవేదనకు గురవుతోందని, ఒక్కసారి తమ గోడు వినాలని హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ... ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను వేడుకున్నారు. అవసరమైతే ఆన్‌లైన్‌లో విచారణకు హాజరుకావాలని, అనవసరంగా ప్రయాణ ఖర్చులు భరించవద్దని సీజేఐ సూచించారు. తన కేసుకు సంబంధించి స్వయంగా వాదనలు వినిపించేందుకు హైదరాబా ద్ నుంచి వచ్చిన సదరు మహిళ సోమవారం ఉదయం మెన్షన్ సమయంలో మాట్లాడుతూ... 'పదిహేనేళ్లుగా మేం జీవచ్ఛవాల్లా బతుకుతున్నాం. మా కుటుంబాలు పూర్తిగా నాశనమయ్యాయి. పిల్లలకు కనీసం తిండిపెట్టలేని, చదువు చెప్పించలేని దీనస్థితిలో ఉన్నాం. నా బాధ మీ మనసుకు చేరాలనే ఇక్కడికి వచ్చాను. ఒక మహిళకు మంగళసూత్రం కంటే మరేదీ ఎక్కువ కాదు.. ఇప్పుడు నా మెడలో ఏముందో చూడండి' అంటూ తన మంగళసూత్రం తీస్తూ భావోద్వేగానికి గురయ్యారు.

ఆన్‌లైన్‌లో హాజరుకండి: సహారా ఆస్తుల విక్రయ వ్యవహారాలకు సంబంధించిన ఈ కేసులో మహిళ ఆవేదనకు స్పందించిన జస్టిస్ సూర్యకాంత్ ఆమెకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. 'మీరు సుప్రీంకోర్టుకు రావడానికి ప్రయాణ ఖర్చులు వృథా చేసుకోవద్దు. ఇక్కడికి రావాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో హాజరుకండి. మీ వాదనలు ఎంతసేపైనా వింటాం. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాతే నిర్ణయం ఉంటుంది' అని సీజేఐ చెప్పారు. సీజేఐ సూచనను మహిళ సున్నితంగా తిరస్కరించారు. తన జీవితం కంటే ఏదీ ముఖ్యం కాదని, తదుపరి విచారణకు కూడా తాను స్వయంగా వస్తానని



పట్టుబట్టారు. దీంతో వచ్చే వారం ఈ కేసు కోసం ఒక ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సీజేఐ ప్రకటించారు. ఆ రోజు బోర్డు జాబితాలో ఈ కేసును మొదటి వరసలో ఉంచుతామని, ప్రత్యేక ధర్మాసనమే కేసును విచారిస్తుందని చెప్పారు.

## ఆర్ఆర్ఆర్ ఆరంభించండి

-మొదటిపేజీ తరువాయి

అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్--విజయవాడ మధ్య 100 కి.మీ. దూరం తగ్గుతుందని, సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు.

**అటవీశాఖ అనుమతులు ఇప్పించండి**

మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. అలాగే, హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణను తాము చేపడతామని తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్‌అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

## నత్తనడకన సర్ ప్రక్రియ

-మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే, తెలంగాణ వ్యాప్తంగా హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 15 శాసనసభ నియోజక వర్గాల్లో జరుగుతున్న సమగ్ర ఓటర్ల సవరణ నత్తనడకన సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీఎల్?ఓ, బీఎల్?ఏలకు సరైన అవగాహన లేకపోవడం వంటి కారణాలతో ఇప్పటి వరకు 15 - 20 శాతం కూడా పూర్తి కాని పరిస్థితి నెలకొందని వెల్లడించారు. సర్? ప్రక్రియ ముగిసేందుకు ఇంకా 10 రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని గుర్తుచేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని తామంతా సీఈవో సుదర్శన్‌రెడ్డిని కలిశామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్?లోని ఓటర్ల సవరణ ప్రక్రియ వేగవంతంగా క్షేత్రస్థాయిలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించామని తెలిపారు.

**పది రోజుల సమయం సరిపోదు**

హైదరాబాద్‌లో బీఎల్‌ఓలతో పాటు టీచర్లు, విద్యార్థులు, జీహెచ్‌ఎంసీ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలని ఎన్నికల సంఘానికి సూచించినట్లు తెలిపారు. ఓటు లేకపోతే ప్రభుత్వ పథకాలు వర్తించవన్న చర్చ జరుగుతోందని ఈ నేపథ్యంలో అర్హత ఉన్న ఒక్కరి కూడా ఓటు పోకుండా చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌కు కూడా దిశా నిర్దేశం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రానున్న పదిరోజులు మరింత చురుగ్గా పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పది రోజుల సమయం సరిపోదని దీనికోసం మరింత గడువు ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.

**విద్యాసంస్థల సహాయం తీసుకోండి**

నగరం కేంద్రంగా 4500 పోలింగ్ కేంద్రాలున్నాయని పొన్నం పేర్కొన్నారు. హైదరాబాద్ అర్బన్‌లో ఓటర్ల సవరణ సరైన విధంగా జరగటం లేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్? ప్రక్రియ బాగానే కొనసాగుతోందన్నారు. అర్బన్ ప్రాంతాల్లో మైగ్రేషన్ ఉండొచ్చని, ఇతర ప్రాంతాలకు మారవచ్చని తెలిపారు. ఇలా అనేక కారణాలతో స్పందన తక్కువగా ఉందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో నగరం పరిధిలోని ప్రైవేటు విద్యాసంస్థల సహాయం తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. "హైదరాబాద్‌లో ఈ ప్రక్రియ అనుకున్న రీతిలో నిర్వహించడం లేదు. నగరం కేంద్రంగా 4500 పోలింగ్ కేంద్రాలున్నాయి. హైదరాబాద్ అర్బన్‌లో ఓటర్ల సవరణ సరైన విధంగా జరగటం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బాగానే కొనసాగుతోంది. అర్బన్ ప్రాంతాల్లో మైగ్రేషన్ ఉండొచ్చు, ఇతర ప్రాంతాలకు మారవచ్చు. ఇలా అనేక కారణాలతో స్పందన తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో నగరం పరిధిలోని ప్రైవేటు విద్యాసంస్థల సహాయం తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశాం. బీఎల్‌ఓలు ఇళ్లకు రావడం లేదని, ఫామ్?లు సరిగా ఇవ్వడం లేదని, ఆన్‌లైన్ కావడం లేదనే సాంకేతిక సమస్యలను వెల్లడించాం. వీటన్నింటినీ అధిగమించేలా చర్యలు తీసుకోవాలని కోరాం"

**ఓటు మిస్ కాకుండా చూసుకోవాలి**

అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు తన ఓటు హక్కును కోల్పోవద్దని కోరుకుంటున్నమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు స్వచ్ఛందంగా బీఎల్?ఓలను పిలిపించుకునైనా ఆన్?లైన్? చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు మిస్? కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు గణేశ్? నవీన్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్, రోహిత్, రాజేశ్? తదితరులు పాల్గొన్నారు.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు



-మొదటిపేజీ తరువాయి

ప్రకటిస్తామని మంత్రి ప్రకటించారు.

**ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మిస్తాం**

గ్రామీణ ప్రాంతాలల్లో ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు అదే సంకల్పంతో క్యూర్ పరిధిలో మరో చరిత్రాత్మక అడుగు వేస్తోందని పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, హైదరాబాద్ నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడం వల్ల తమ జీవనోపాధి కోల్పోతామనే ఆందోళనతో చాలా మంది అక్కడ నివసించలేకపోయారని తెలిపారు. తమ ప్రభుత్వం పేదల జీవన వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే నియోజకవర్గాన్ని మంత్రి యూనిట్?గా కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మించి యాజమాన్య హక్కు కల్పించేలా ప్రణాళిక చేసినట్లు మంత్రి వివరించారు. సమావేశంలో హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి, ఎల్ఏవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు..

**ఇందిరమ్మ ఇళ్ల కోసం 7 ప్రాంతాలు**

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇప్పటివరకు 7 ప్రాంతాలను ఖరారు చేయగా మిగిలిన ప్రాంతాలకు సంబంధించి భూమిని గుర్తించే పనిలో యంత్రాంగం చురుకుగా నిమగ్నమై ఉంది.

ఎంపికైన స్థలాలు ఇవే : -

నాంపల్లిలోని కుల్సుంపురలో 4.3 ఎకరాల్లో ఎల్ఐజీ, ఎంఐజీకి కలిపి 620 ఇళ్లతో టవర్?.

మల్లేపల్లిలోని నిలోఫర్ ఆసుపత్రి పక్కనున్న పోలీసు క్వార్టర్స్?లో 4.20 ఎకరాల్లో 680 ఫ్లాట్లు


కూకట్‌పల్లిలో ఐదెకరాల హౌసింగ్ బోర్డు స్థలం గుర్తింపు

రెడ్‌హిల్స్‌లో రెండెకరాల్లో 270 ఫ్లాట్లు

బహదూర్‌పుర నియోజకవర్గంలోని ఫారూఖ్‌నగర్‌లో 4 ఎకరాల్లో 600 ఫ్లాట్లు

మలక్‌పేటలోని ఓల్డ్ క్వార్టర్స్ ఆర్అండ్‌బీ 9.11 ఎకరాల్లో 1400 ఫ్లాట్లు

మలక్‌పేటలోని ఓల్డ్ క్వార్టర్స్ అర్అండ్‌బీ కాలడేరా 4.7 ఎకరాల్లో 630 ఫ్లాట్లు



# మధ్యతరగతి మందహాసాలు

శ్రీకాంత్, లయ నాయకానాయికలుగా రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మిస్టర్ మిడిల్‌క్లాస్'. జి.నాగేశ్వర రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. మంగళవారం ట్రైలర్‌ను ఆవిష్కరించడంతో పాటు ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు వి.వి.వినాయక్, దశరథ్, రచయిత కోన వెంకట్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ .. మధ్యతరగతి కష్టాలను వినోదాత్మకంగా ఈ సినిమాలో చూపించారన్నారు. ఇందులో నటించిన ప్రతీ ఆర్టిస్టుతో గతంలో తాను సినిమాలు చేశానని, మళ్లీ వారందరితో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పాత రోజులను గుర్తుకు తెచ్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమాలో తాను వెంకటేశ్వరస్వామి పాత్రను పోషించడం అదృష్టంగా భావిస్తున్నానని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ సినిమాతో శ్రీకాంత్ బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టబోతున్నారని, రాజేంద్రప్రసాద్ పాత్ర వెన్నెముకలా నిలిచిందని, ఆద్యంతం హాస్యభరితంగా సినిమా ప్రేక్షకుల్ని అలరిస్తుందని దర్శకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు

# చెన్నైకి మకాం మార్పు

కమల్‌హాసన్ ముద్దుల తనయ శృతిహాసన్ చెన్నైలో కొత్త ఇంటిలోకి అడుగుపెట్టింది. గృహ ప్రవేశానికి సంబంధించిన ఫొటోలను తన సోషల్‌మీడియా ఖాతాల ద్వారా పంచుకుంది. దాదాపు 40కోట్ల వ్యయంతో తన అభిరుచికి తగినట్లు శృతిహాసన్ ఇంటిని డిజైన్ చేసుకుందట. సోమవారం జరిగిన గృహ ప్రవేశ వేడుకలో ఆమె సోదరి అక్షరహాసన్‌తో పాటు కొద్దిమంది స్నేహితులు పాల్గొన్నారు. కెరీర్ ఆరంభం నుంచి దాదాపు పదిహేనేళ్లుగా ముంబయిలో నివాసం ఉంటున్నది శృతిహాసన్. అయితే గతకొంతకాలంగా బాలీవుడ్‌లో ఈ భామకు అవకాశాలు తగ్గాయి. వ్యక్తిగత జీవితంలో కూడా ఒడిదుడుకులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశ్యంలో తిరిగి చెన్నైకి మకాం మార్చిందని అంటున్నారు. ఇక నుంచి దక్షిణాది సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయం కూడా ఈ భామ చెన్నైకి షిఫ్ట్ కావడానికి ఓ కారణమని చెబుతున్నారు. ఇటీవలే 'పెద్ది' సినిమాలో ఐటెం సాంగ్‌లో మెరిసిన ఈ సొగసరి ప్రస్తుతం దుల్కర్ సల్మాన్‌తో కలిసి 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో నటిస్తున్నది.





# అతిథి పాత్రకు 15కోట్లు?

పారితోషికాల విషయంలో హీరోలతో పోటీపడుతూ తగ్గేదేలే అంటున్నారు అగ్ర కథానాయికలు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్స్ రెమ్యునరేషన్ కూడా రెండుమూడు కోట్లకు మించేది కాదు. కానీ ఇప్పుడు సినీ వ్యాపార సమీకరణాలు మారిపోయాయి. పాన్ ఇండియా ట్రెండ్‌తో పాటు నాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలకు ఆదరణ పెరగడంతో హీరోయిన్స్ సైతం భారీ పారితోషికాలను డిమాండ్ చేస్తున్నారు. దక్షిణాదితో పాటు హిందీలో అగ్ర కథానాయికలు పదికోట్లకు పైగా రెమ్యునరేషన్ అందుకోవడం సాధారణంగా మారింది. అయితే బాలీవుడ్ భామ అలియాభట్ అతిథి పాత్రకోసమే 15కోట్ల రెమ్యునరేషన్ స్వీకరించి ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. హిందీ సూపర్‌హిట్ హారర్ ఫిల్మ్ 'తుంబాడ్'కు సీక్వెల్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. సోహమ్‌షా హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిల్ బార్వే దర్శకుడు. ఇందులో అలియా కీలకమైన అతిథి పాత్రను పోషిస్తున్నది. కేవలం పదినిమిషాల నిడివిగల ఈ పాత్ర కోసం మేకర్స్ అలియాభట్‌కు 15 కోట్ల రెమ్యునరేషన్‌ను ఆఫర్ చేశారని తెలిసింది. పాన్ ఇండియా స్థాయిలో అలియాభట్‌కు ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని ఆమె కోరినంత పారితోషికాన్ని ఇచ్చారని బాలీవుడ్ ట్రేడ్‌వర్గాల్లో వినిపిస్తున్నది. త్వరలో ఈ సినిమా సెట్స్‌లో అలియాభట్ జాయిన్ కానుంది. ఈ సీక్వెల్‌లో నవాజుద్దీన్ సిద్ధికీ సైతం ఓ హీరోగా నటిస్తున్నారు. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.



# పోలీస్ పాత్రలో కొత్త సినిమా?

'కేజీఎఫ్' ఫ్రాంచైజీతో దేశవ్యాప్తంగా మంచి పాపులారిటీ సంపాదించుకున్నారు కన్నడ అగ్ర హీరో యశ్. ఆయన తాజా చిత్రం 'టాక్సిక్' ఆగస్ట్ 26న ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు బాలీవుడ్ 'రామాయణ'లో కూడా యశ్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత యశ్ చేయబోయే ప్రాజెక్ట్ ఏంటన్నది ఆసక్తికరంగా మారింది. తాజా సమాచారం ప్రకారం 'సప్త సాగరదాచే ఎల్లో' (తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రంతో కన్నడంలో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు దర్శకుడు హేమంత్ ఎమ్ రావ్. ఆయన దర్శకత్వంలో యశ్ తన తదుపరి సినిమా చేయబోతున్నారని కన్నడ ఫిల్మ్‌వర్గాల్లో వినిపిస్తున్నది. ఇందులో యశ్ పోలీస్ పాత్రలో కనిపించబోతున్నారని, సామాజిక అంశాల చుట్టూ అల్లుకున్న ఈ కథలో ఆయన ఫెరోషియస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో కరణ్‌జోహార్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారని తెలిసింది. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223